## క్లుప్తంగా

### ఫోన్ అప్పగించిన పోలీసులు

కడెం: మండలంలోని చిట్యాల్ గ్రామానికి చెందిన జుంబర్తి లావణ్య గురువారం చిట్యాల్ నుంచి కడెం ఆటోలో వస్తుండగా తన రూ.13 వేల విలువైన స్మార్ట్‌ఫోన్‌ను పోగొట్టుకుంది. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా టెక్ టీం సిబ్బంది ఫోన్ లోకేషన్ ట్రేస్ చేసి పట్టుకున్నారు. దొరికిన ఫోన్‌ను పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్సై భీంరావు.. బాధితురాలికి అప్పగించారు.

### పాఠశాలలో మాక్ పోలింగ్



పోలింగ్‌లో పాల్గొన్న విద్యార్థులు

కుభీర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మాక్ పోలింగ్ నిర్వహించారు. ఇందులో ఆరుగురు అభ్యర్థులు పోటీ చేయగా మణికంట, కె.అక్షయ గెలుపొందారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా సురేఖ, ఎన్నికల పరిశీలకులుగా సురేశ్, ప్రవీణ్ వ్యవహరించారు. విద్యార్థులు క్యూలైన్లలో నిలబడి ఓటు వేశారు. అంతకుముందు ఎన్నికల విధానంపై ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయులు డి.సురేశ్, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### స్టడీ మెటీరియల్ పంపిణీ

నర్సాపూర్(జి): మండలంలోని గొల్లమాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదివే 27మంది విద్యార్థులకు గురువారం సర్పంచ్ చెన్న మహేశ్ స్టడీ మెటీరియల్ అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఎస్ఎంసీ చైర్మన్ పోశెట్టి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### డీసీసీ అధ్యక్షుడికి అభినందన



ముత్యంరెడ్డికి స్వీట్ తినిపిస్తున్న ఏలేటి

నిర్మల్‌చైన్‌గేట్: డీసీసీ అధ్యక్షుడిగా ఇటీవల నియమితులైన ముత్యంరెడ్డిని ఏఐసీసీ కార్యక్రమాల అమలు కమిటీ చైర్మన్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి గురువారం ఆయన నివాసానికి వెళ్లి అభినందించారు. ఈ సందర్భంగా ఆయనకు మిఠాయి తినిపించి సత్కరించారు.

### పకడ్బందీగా 'కంటివెలుగు' నిర్వహించాలి

లోకేశ్వరం: పకడ్బందీగా కంటివెలుగు కార్యక్రమం నిర్వహించాలని పీహెచ్‌సీ వైద్యాధికారి సందీప్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో సిబ్బందికి కంటివెలుగుపై సమావేశం నిర్వహించారు. వైద్యాధికారి మాట్లాడుతూ.. శిబిరం వద్దకు వచ్చే ప్రజలకు ఇబ్బందుల్లేకుండా చూడాలని సూచించారు. వైద్యురాలు తేజస్విని, సిబ్బంది ఉన్నారు.

### విలువలతో కూడిన విద్య

నిర్మల్‌చైన్‌గేట్: శిశుమందిర్ పాఠశాలల్లో విలువలతో కూడిన విద్య అందిస్తారని వశిష్ట డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అఖిలేశ్‌కుమార్‌సింగ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశుమందిర్ బుధవార్‌పేటలో పోషకుల సమావేశంలో మాట్లాడారు. విభాగ కార్యదర్శి కట్ట నాగచారి, జిల్లా అధ్యక్షుడు కిషన్, ప్రవీణ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.



నిర్మల్‌లో 2కెరన్‌లో పాల్గొన్న బీజేవైఎం నాయకులు

## వివేకానందుడికి ఘన నివాళి

జిల్లావ్యాప్తంగా స్వామి వివేకానందుడి జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పట్టణాలు, గ్రామాల్లో మహనీయుడి చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు వివేకాందుడి గొప్పతనం గురించి ఉపాధ్యాయులు వివరించి చెప్పారు. ఈసందర్భంగా ఆయా రాజకీయ పార్టీల నాయకులు, యువజన సంఘాల నాయకులు, అధికారులు వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. జిల్లా కేంద్రంలో బీజేవైఎం ఆధ్వర్యంలో నిర్మల్‌లోని బీజేపీ పార్టీ కార్యాలయం నుంచి వివేకానంద చౌక్ వరకు యంగ్ ఇండియా ఆధ్వర్యంలో 2కెరన్ నిర్వహించారు. లోకేశ్వరం, గడ్‌చాంద గ్రామాల్లో వివేకానందుడి విగ్రహానికి బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రమాదేవి నివాళులర్పించారు. బాసరలోని హెల్త్‌సెంటర్‌లో యువజన సంఘం సభ్యులు రక్తదానం చేశారు. భైంసాలోని వివేకానంద చౌక్‌లో పట్టణ సీఐ ప్రవీణ్‌కుమార్, ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

– సాక్షి, నెట్‌వర్క్



తానూరు: భోసి శిశుమందిర్ పాఠశాలలో..



ముథోల్ శిశుమందిర్‌లో వివేకానందుడి వేషధారణ



నర్సాపూర్(జి)లో..



నిర్మల్‌లో వివేకానంద సేవా సమితి సభ్యుల నివాళి



లోకేశ్వరంలో..



కడెం మండల కేంద్రంలో నివాళులర్పిస్తున్న నాయకులు



భైంసాలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రమాదేవి, అధికారులు, నేతలు



ఖానాపూర్ మున్సిపాలిటీలో నివాళులర్పించిన నాయకులు



భైంసారూరల్: కుంసర గ్రామంలో యువకుల నివాళి



కుభీర్‌లో వివేకానందుడి విగ్రహం వద్ద..



సారంగపూర్: జామ్ గ్రామంలో

## రైతుబజార్‌లో..

| కూరగాయలు | కిలో(రూ.లో) |
|---|---|
| టమాటా | 10 |
| వంకాయ | 40 |
| బెండకాయ | 40 |
| పచ్చిమిర్చి | 40 |
| కాకరకాయ | 50 |
| బీరకాయ | 60 |
| క్యారెట్ | 80 |
| గోరుచిక్కుడు | 60 |
| కొత్తిమీర | 100 |
| అల్లం | 50 |
| ఎల్లిగడ్డ | 50 |
| ఉల్లిగడ్డ | 25 |
| ఆలుగడ్డ | 30 |

– నిర్మల్‌టౌన్

## సినిమాలు




తిరుమల : వీరసింహారెడ్డి
నారాయణ : తెగింపు
వెంకటేష్ : వాల్తేరు వీరయ్య

### స్కాలర్‌షిప్‌లు అందజేత

లక్ష్మణచాంద: సోన్ మండలంలోని మాదాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉల్లాస్ ట్రస్ట్(హైదరాబాద్) ఆధ్వర్యంలో మెరిట్ స్కాలర్ షిప్‌లు అందజేశారు. గురువారం పాఠశాలలో 9,10 తరగతుల్లో ఉత్తమ మార్కులు సాధించిన 10 మందికి ఒక్కొక్కరికి రూ.వెయ్యి చొప్పున మొత్తం రూ.10వేలను అందించారు. ఇందులో ట్రస్టు సభ్యులు బండి దీపక్, ప్రధానోపాధ్యాయుడు హరీశ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### ఏఎస్పీని కలిసిన కన్కపూర్ గ్రామస్తులు

లోకేశ్వరం: మండలంలోని కన్కపూర్ గ్రామ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు గురువారం భైంసా ఏఎస్పీ కిరణ్‌కారేను కలిశారు. అంబేద్కర్ యువజన సంఘం అధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన బుద్ధవిహార్ విగ్రహాన్ని ఈనెల 29న ప్రారంభిస్తామని.. కార్యక్రమానికి రావాలని ఏఎస్పీని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ నరేశ్, సాయిలు, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణ కేంద్రం ఏర్పాటుకు వినతి

భైంసారూరల్: కుమ్మరి వృత్తి శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ ఆ సంఘం సభ్యులు ఎమ్మెల్యే విఠల్‌రెడ్డిని కలిసి విన్నవించారు. గురువారం భైంసా మండలంలోని దేగాం గ్రామంలోని ఎమ్మెల్యే నివాసానికి చేరుకుని కుమ్మరి సంఘం సభ్యులు తమ సమస్యలను వివరించారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే శిక్షణ కేంద్రం ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. అనంతరం కుమ్మరి జాగృతి వెల్ఫేర్ సొసైటీ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు గంగాధర్, ప్రధాన కార్యదర్శి అనిల్, రఘు, శ్రీనివాస్, లింగన్న, భోజన్న తదితరులు ఉన్నారు.

**సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత**

భైంసారూరల్ మండలంలోని వానల్‌పాడ్ గ్రామానికి చెందిన ఎం.బాబుకు రూ.34వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరైంది. గురువారం దేగాం గ్రామంలోని తన నివాసంలో ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి బాధిత కుటుంబానికి చెక్కు అందజేశారు. కార్యక్రమంలో ముత్యంరెడ్డి, సాయారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి, కుమ్మరి సంఘం సభ్యులు

### సన్మానం

నిర్మల్‌చైన్‌గేట్: జిల్లా కేంద్రంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి విద్య వైజ్ఞానిక ప్రదర్శనల్లో జూనియర్స్ విభాగంలో మూడో స్థానంలో నిలిచిన సోఫీనగర్ కస్తూరిబా విద్యార్థిని మల్లీశ్వరి, గైడ్ టీచర్ శైలజను గురువారం కేజీబీవీలో సన్మానించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలన్నారు. ఉపాధ్యాయురాలు సుజాత, కేజీబీవీ సిబ్బంది పాల్గొన్నారు.

**ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థికి..**

నర్సాపూర్(జి): మండలంలోని బూరుగుపల్లి(జి) గ్రామానికి చెందిన రాథోడ్ శిల్ప హైదరాబాద్‌లోని వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించింది. ఈ మేరకు గురువారం మండల కేంద్రంలో తహసీల్దార్ శ్రీకాంత్.. విద్యార్థిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో డీటీ ముత్యం, గిర్దావర్ వేణుగోపాల్ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడి దాతృత్వం

- పాఠశాలకు రూ.1.15 లక్షల విరాళం
- అభినందించిన గ్రామస్తులు

భైంసారూరల్: మండలంలోని వానల్‌పాడ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల అభివృద్ధికి అక్కడే పని చేస్తున్న ఉపాధ్యాయుడు ప్రజోత్‌కుమార్ రూ.1.15 లక్షల సొమ్మును విరాళంగా అందించినట్లు సర్పంచ్ రాజన్న తెలిపారు. గణిత ఉపాధ్యాయుడు ప్రజోత్ ఇచ్చిన సొమ్ముతో పాఠశాలలో వేదిక, రేకులషెడ్డు (వంటగది) నిర్మించేందుకు గురువారం పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంచి మనసు చాటుకున్న ఉపాధ్యాయుడిని పలువురు గ్రామస్తులు అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అనిల్‌కుమార్, పలువురు ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్ రాజన్న, పక్కన ఉపాధ్యాయుడు ప్రజోత్‌కుమార్

### అటెన్షన్ ప్లీజ్.. రోడ్డు పక్కన ముప్పు



కుభీర్: మండల కేంద్రం నుంచి పార్డి(బి) గ్రామం వెళ్లే మార్గంలో రోడ్డు పక్కన భారీవర్షాలకు కోతకు గురై ప్రమాదకరంగా మారింది. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని రాకపోకలు సాగించే వాహనదారులు భయపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని వేడుకుంటున్నారు.

ప్రశ్నించాల్సిన అధికారి: సూర్యతేజ, పీఆర్ ఏఈ, ఫోన్: 7702888482

# ఆనందాల కాంతి.. సంక్రాంతి



వశిష్ట ఈ-టెక్నో స్కూల్‌లో చిన్నారులు, సిబ్బంది



జిల్లా కేంద్రంలోని బచ్‌పన్ స్కూల్‌లో..



కుంటాల: పెంచికల్‌పాడ్ ప్రాథమిక పాఠశాలలో



ఖానాపూర్: బావాపూర్(కె) పాఠశాలలో

నిర్మల్‌చైన్‌గేట్: జిల్లావ్యాప్తంగా పాఠశాలలో గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. విద్యార్థులు ముగ్గుల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని సందడి చేశారు. పిండి వంటలు ఆకర్షణగా నిలిచాయి. జిల్లా కేంద్రంలోని రవి హైస్కూల్‌లో హరిదాసు వేషధారణలో చిన్నారుల కీర్తనలు ఆకట్టుకున్నాయి. కరస్పాండెంట్ వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ రాణి తదితరులు పాల్గొన్నారు. ఆదర్శనగర్‌లోని వశిష్ట ఇంపల్స్ ఈటెక్నో స్కూల్‌లో విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులకు ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. స్కూల్ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, సోన్ జెడ్పీటీసీ జీవన్‌రెడ్డి, బీఆర్ఎస్ యూత్ సోన్ మండలాధ్యక్షుడు ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ రమేశ్ పాల్గొన్నారు. బచ్‌పన్ పాఠశాలలో ముగ్గులు అలరించాయి.

కడెం: మండలంలోని అల్లంపల్లి జీయర్ గురుకులంలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. హెచ్ఎం చక్రధర్, ఉపాధ్యాయులు ఉన్నారు.

ముథోల్: మండల కేంద్రంలోని అక్షర పాఠశాలలో విద్యార్థులకు భోగి పండ్లు పోసి ఆశీర్వదించారు. పాఠశాల డైరెక్టర్ సుభాశ్, ఉపాధ్యాయులు మాధవ్ రావు, సంతోశ్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

బాసర: మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు రంగుల ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రదానం చేసినట్లు ప్రధానోపాధ్యాయుడు లతీఫ్ తెలిపారు.

భైంసాటౌన్: పట్టణంలోని స్థానిక వాసవి హైస్కూల్‌లో విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ రాజేశ్వర్, ప్రిన్సిపాల్ హరిప్రసాద్, తదితరులున్నారు. స్థానిక శ్రీమేధ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు.

**ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు**

సారంగపూర్: మండలంలోని జామ్ గ్రామంలో గురువారం ఐఎఫ్‌టీయూ, ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.రేష్మ, దేవవ్వ, సునంద, జమున, గంగవ్వ, రాజవ్వ ఉన్నారు.

ఖానాపూర్: బావాపూర్(కె), ప్రభుత్వ పాఠశాలతోపాటు పట్టణంలోని ధ్రువ ఇంగ్లీశ్ మీడియం హైస్కూల్, ఏసీఈ పాఠశాలల్లో విద్యార్థులకు ముగ్గుల, గాలిపటాల పోటీలు నిర్వహించారు.

సారంగపూర్: మండల కేంద్రంలోని వివేకానంద పాఠశాలలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు, పతాంగుల పోటీలు నిర్వహించారు. సిబ్బంది, కరస్పాండెంట్ రమణారావు ఉన్నారు.

లోకేశ్వరం: కుంటాల మండలం పెంచికల్‌పాడ్ ప్రాథమిక పాఠశాలలో పతంగుల పండుగ నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు ఎల్లన్న ఉన్నారు.

తానూరు: మండలంలోని ఎల్వి జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.



భైంసా వాసవీ హైస్కూల్‌లో..



ముథోల్‌లోని అక్షర పాఠశాలలో



కడెం: అల్లంపల్లి జీయర్ గురుకులంలో..



సారంగపూర్ వివేకానంద పాఠశాలలో..

### పరామర్శ

ఖానాపూర్: ఇటీవల ప్రమాదంలో గాయపడిన సీనియర్ జర్నలిస్ట్ మంత్రరాజం దేవేందర్‌ను తన ఇంటి వద్ద గురువారం బీజేపీ నాయకురాలు, పెంబి జెడ్పీటీసీ జానుబాయి పరామర్శించారు. వెంట గోపాల్‌రెడ్డి, కూరగాయల శంకరయ్య తదితరులు ఉన్నారు.